## కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం



నేరడిగొండ: బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి జెండా ఎగురవేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, ఏప్రిల్ 27 : రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ పరిస్థితులతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ దండుతో కదిలి వెళ్లారు. ఈ సందర్భంగా నేరడిగొండలో ఎమ్మెల్యే నాయకులతో కలిసి బీఆర్ఎస్ జెండా ఎగురవేసి వరంగల్ సభకు వెళ్లే ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ పాలనపై ప్రజల్లో 16 నెలల్లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి సీఎం అవుతారని, ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్



నేరడిగొండ: కార్యకర్తలతో కలిసి భోజనం చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, ఏప్రిల్ 27: బోథ్ నియోజకవర్గంలోని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వరంగల్ రజతోత్సవ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఊరూరా గ్రామాల్లో భారీ కాన్వాయ్‌లతో ముందుకు సాగుతూ, డీజే మ్యూజిక్ వద్ద జోష్ నింపుతూ నృత్యాలు చేశారు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ స్వయంగా కార్యకర్తలతో కలిసిపోయి జగిత్యాల వద్ద పాదయాత్రగా నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. ఆయన ప్రదర్శించిన ఉత్సాహం అక్కడి ప్రజలను ఆకట్టుకుంది. ఎమ్మెల్యేను చూడడానికి, ఆయనతో కలిసి నృత్యాలు చేయడానికి కార్యకర్తలు పోటీ పడ్డారు. దీంతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపింది. బీఆర్ఎస్ శ్రేణులంతా జై కేసీఆర్ అంటూ నినాదాలతో మారు మోగించారు. సమావేశానికి వెళ్లే మార్గమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది.



పెంబి : బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి

## కమీషన్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బాకీలు



ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, ఏప్రిల్ 27: గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగ సంక్షేమం కోసం పెట్టుబడులు తీసుకొస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వారి కమీషన్ల కోసం బాకీలు చేస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదివారం వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభలో కేసీఆర్ మాటలు కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయని పేర్కొన్నారు. వరంగల్ సభను విజయవంతం చేసే దిశగా జోగు రామన్న ఆధ్వర్యంలో 500 వాహనాలలో భారీ ర్యాలీ బయలుదేరింది. మొదట జోగు రామన్న జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మహిళలు మంగళ హారతులు బతుకమ్మలతో స్వాగతం పలికారు. బతుకమ్మను జోగు రామన్న తలపై ఎత్తుకొని ర్యాలీలో కొనసాగించారు. పట్టణ పురవీధుల గుండా వాహనాల ర్యాలీని కొనసాగించారు. సభలో 5000 మందితో పాల్గొంటున్నట్లు జోగు రామన్న పేర్కొన్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి జాగ్రత్తలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జోగు ప్రేమేందర్, పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, నాయకులు ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, లింగారెడ్డి, మార్శెట్టి గోవర్ధన్, యాసం నర్సింగరావ్, యూనిస్ అక్బానీ, సాజీదుద్దీన్, అశ్రాఫ్, రాజన్న, జగదీశ్, బీసీ పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్, ఐసీడీఎస్ మాజీ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల, స్వరూపరాణి, మమత, పర్వీన్, అశోక్, శివ పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 27: భూ భారతి చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం ఇచ్చోడలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో, సిరికొండలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ శ్యామలాదేవి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సత్యవతి, తహసీల్దార్లు , ఎంపీడీవోలు లక్ష్మణ్, రవీందర్ పాల్గొన్నారు.

## తర్నం బ్రిడ్జి తొలగింపు ప్రారంభం

జైనథ్, ఏప్రిల్ 27: జైనథ్ ఉమ్మడి మండలంలోని సాత్నాల నదిపై ఉన్న తర్నం బ్రిడ్జిని ఆదివారం ఆర్అండ్‌బీ నేషనల్ హైవే అధికారులు తొలగింపు పనులు ప్రారంభించారు. 2023 సంవత్సరంలో బ్రిడ్జికి బీటలు రావడంతో రాకపోకలు నిలిపివేశారు. దీంతో బేల మండలాలతో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర ప్రజలకు వంతెనపై నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. ఇటీవల జాతీయ రహదారి పనుల్లో భాగంగా కొత్త బ్రిడ్జి నిర్మాణానికి పాత బ్రిడ్జిని ఆదివారం అధికారులు డిటోనేటర్లతో బ్రిడ్జిని తొలగిస్తున్నారు. ఈ బ్రిడ్జి తొలగింపును ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బోథ్, ఏప్రిల్ 27: బోథ్ మండలంలోని కుచలాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాలు .. రాకేశ్ రెడ్డి(35) ద్విచక్రవాహనంపై పాలేరుతో పాటు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఉమ్మి వాహనాన్ని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం నిర్మల్ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.



ఎదులాపురం: బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనీషా



జైనథ్: రజతోత్సవ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



బేల: నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



తాంసి నుంచి బయలుదేరి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బండెనక బండి కదిలె..

- దారులన్నీ ఎల్కతుర్తివైపే
- ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల నుంచి కదిలిన బీఆర్ఎస్ దండు
- స్వచ్ఛందంగా తరలివెళ్లిన ప్రజలు, యువకులు

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 27: మరో చారిత్రక ఘట్టానికి వేదికైన వరంగల్ జిల్లా ఎల్కతుర్తికి గులాబీ దండు కదిలింది. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి, 25వ పడిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు ఉప్పెనలా కదిలింది. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ మాజీ చైర్మన్లు, మున్సిపల్ మాజీ చైర్మన్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీ జెండాలు ఆవిష్కరించి, వాహనాలను ప్రారంభించగా ఎల్కతుర్తి వైపునకు సాగాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దండులా తరలివచ్చి జై తెలంగాణ.. జైజై కేసీఆర్.. నినాదాలతో హోరెత్తించారు. ఏ దారి చూసినా గులాబీమయమై కనిపించింది. వేలాది వాహనాల్లో బయలుదేరి మధ్యాహ్నంకల్లా ఎల్కతుర్తికి పోటెత్తింది. అధినేతకు నీరా'జనం' పట్టి, ప్రసంగానికి మంత్రముగ్ధులైంది. భవిష్యత్ మనదేనన్న భరోసాతో కొత్త ఉత్సాహంతో సంతోషంగా వెనుదిరిగింది. ఆదిలాబాద్‌లోని మోచిగల్లీలో బీఆర్ఎస్ జెండాను మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనీషా పవన్ రావు ఎగురవేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో వరంగల్‌కు వెళ్లారు. నిర్మల్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ కొరిపెల్లి విజయలక్ష్మి, నిర్మల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాంకిషన్‌రెడ్డి జెండాను ఊపి బస్సులను వరంగల్‌కు ప్రారంభించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. రజతోత్సవ సభకు తరలివెళ్లిన వారిలో జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూషణ్‌రెడ్డి, నిర్మల్ బీఆర్ఎస్ కన్వీనర్ పీవీ మహేశ్‌రెడ్డి, లక్ష్మణచాంద మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మామడ చంద్రశేఖర్‌గౌడ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



ఖానాపూర్: తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్



భైంసా : జెండా ఊపి ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్



ఇచ్చోడ: ముక్రా(కె) నుంచి బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు



బోథ్: గులాబీ జెండా ఎగురవేస్తున్న నాయకులు



గుడిహత్నూర్‌లో..



బజార్‌హత్నూర్: నినాదాలు చేస్తున్న నాయకులు



భీంపూర్: కరంజి నుంచి బయలుదేరి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



తలమడుగులో..



ఉట్నూర్: బస్సులో వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



నిర్మల్‌లోని బుధవార్‌పేట్ వార్డులో..



నార్నూర్: నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



సారంగాపూర్: వరంగల్ సభకు తరలివెళ్తున్న నాయకులు



లక్ష్మణచాంద: తిర్‌పల్లిలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ కృష్ణారెడ్డి



దిలావర్‌పూర్: లోలం వద్ద నృత్యాలు చేస్తున్న యువకులు



నర్సాపూర్ (జీ): రజతోత్సవ సభకు తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు



లోకేశ్వరం నుంచి తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు



ముథోల్ నుంచి..



బాసరలో..



తానూర్: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్తున్న నాయకులు




కడెం: జెండా ఆవిష్కరణ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



దస్తురాబాద్ : బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్న మండలాధ్యక్షుడు ఐలయ్య యాదవ్

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బేల: 2000-01 పదో తరగతి విద్యార్థులు

బేల, ఏప్రిల్ 27: బేల మండలం సాంగిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక మోతిజీ మహారాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.



నిర్మల్ చైన్‌గేట్: సమ్మేళనంలో పాల్గొన్న గురువులు, విద్యార్థులు

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 27 : నిర్మల్‌లోని సిరి బ్యాంకెట్‌హాల్‌లో ఎస్ఆర్‌కే పాఠశాలలో1998-99లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ముథోల్, ఏప్రిల్, 27 : ముథోల్‌లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 2002-03 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బస్వ గార్డెన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారాం, విశ్వనాథ్, మురళి, రమేశ్, మల్లన్న, విద్యార్థులు పాల్గొన్నారు.



ముథోల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

## మద్యం పట్టివేత

బోథ్, ఏప్రిల్ 27: బోథ్ మండలంలోని ఘన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద శనివారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్నట్లు ఇచ్చోడ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దులోని ఘన్‌పూర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బజార్‌హత్నూర్‌కు చెందిన తోట త్రిశుల్ నడుచుకుంటూ మహారాష్ట్రకు చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్(సుంకం చెల్లించని మద్యం) 8 బాటిల్స్ (16 లీటర్స్) తీసుకువస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ రూ.19,200 ఉంటుందని పేర్కొన్నారు. మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## ఇసుక టిప్పర్లు స్వాధీనం

జైనథ్, ఏప్రిల్ 27: జైనథ్ మండలంలోని ఆనందపూర్ గ్రామంలో పెనుగంగ నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు జైనథ్ సీఐ సాయినాథ్, ఎస్ఐ పురుషోత్తం, పోలీస్ సిబ్బంది తనిఖీ నిర్వహించారు. ఆనందపూర్ నుంచి ఆదిలాబాద్‌కు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేసి ఓనర్ తాటిపల్లి కరుణాకర్ రావ్, ఇసుక రవాణా చేసే కరణ్‌రెడ్డి, డ్రైవర్ నైతం మారుతిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

బేల, ఏప్రిల్ 27: బేల మండలం కంగార్పూర్ గ్రామంలో పెనుగంగ నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు శనివారం రాత్రి జైనథ్ సీఐ సాయినాథ్, బేల ఏఎస్ఐ జీవన్, పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. కంగార్పూర్ నుంచి నార్నూర్‌కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేసి టిప్పర్ ఓనర్ కృష్ణ, డ్రైవర్ భానుదాస్‌పై పీడీపీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేశామని తెలిపారు.

## రక్తహీనత నిర్మూలనకు చర్యలు

నార్నూర్, ఏప్రిల్ 27 : రక్తహీనత నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. ఆదివారం నార్నూర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్తహీనతతో బాధపడుతున్న బాధితురాలికి రక్తం ఎక్కిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడంతో రక్తహీనతను నివారించవచ్చున్నారు. ఆయన వెంట వైద్యాధికారులు రాంబాబు, సంజీవ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## కాలనీలు సందర్శన

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 27: నిర్మల్‌లోని గాజుల్‌పేట్, టీచర్స్ కాలనీ, యాహీయా కాలనీలను జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సందర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు కాలువలు, రోడ్ల సమస్యలు, నిర్మాణాలపై ఆరా తీశారు. శివారు ప్రాంతాలు కావడంతో ఈ కాలనీలలో అభివృద్ధి జరుగలేదని శివారు కాలనీలపై సముచిత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్ ఇమ్రాన్ ఉన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్27 : మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని నిర్మల్ ఎస్పీ జానకీషర్మిల అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవింగ్‌ను నిర్వహించామని తెలిపారు. సుమారు 100 మంది మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశామని, 100 వాహనాలు పట్టుకుని అన్ని పోలీస్ స్టేషన్లలో తల్లిదండ్రులు, మైనర్లకు కౌన్సెలింగ్ ఇచ్చామని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలకు సెలవులు ఇవ్వడంతో పిల్లలపై తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## శివయ్యకు వినతి

బాసర, ఏప్రిల్ 27 : తమను రెగ్యూలర్ చేయాలని కోరుతూ నిరసన చేపడుతున్న ఆర్జీయూకేటీ ఒప్పంద అధ్యాపకుల నిరసన ఆదివారం19వ రోజుకు చేరుకుంది. ఆదివారం నిర్మల్ జిల్లా బాసర గోదావరి నది ఒడ్డున గల స్వయంభూగా వెలసిన శివయ్యకు సీఎం పేరిట అర్చన చేయించి తమను రెగ్యూలర్ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో డా. బాలకృష్ణ, డా. రమాదేవి, డా. రాములు, డా. విజయ్‌కుమార్, ఆప్ సింగర్ విజయ్‌కుమార్, సతీశ్‌కుమార్, ప్రభాకర్ రావు, మధుసూదన్ పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారిపై కేసు

ఎదులాపురం, ఏప్రిల్ 27: అమాయక ప్రజలు, రైతుల వద్ద నుంచి అధిక వడ్డీ వసూలు చేస్తూ వారి భూములను వడ్డీ పేరుతో రాయించుకుంటున్న వడ్డీ వ్యాపారిపై ఆదిలాబాద్ జిల్లా జైనథ్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేశామని డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని డీఎస్పీ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. జైనథ్ మండలం రైతు గోస్కుల నర్సయ్య ఫిర్యాదు మేరకు కేదార్పూర్ గ్రామానికి చెందిన బోయర్ రమేశ్ 2011 సంవత్సరంలో 25 శాతానికి వడ్డీకి రూ.3 లక్షలు ఇచ్చి తన 1.36 ఎకరాల భూమిని తన తమ్ముడు గజానన్ పేరుపై రాయించుకున్నాడు. 2013 సంవత్సరంలో బాధితుడు రూ.2 లక్షలు, 2017లో రూ.2 లక్షలు చెల్లించిన తిరిగి తన భూమిని తనకు ఇచ్చేయాలని చెప్పిన నిరాకరించడంతో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అతడిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అదేవిధంగా అతని ఇంటి వద్ద తనిఖీ చేయగా అతని వద్ద సంతకం చేసిన రెండు ఖాళీ బ్యాంకు చెక్కులు, 32 సేల్ డీడీలు, రెండు ధరణి సేల్ డీడీ, 31 ఫిక్స్ డిపాజిట్ పత్రాలు స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ దాదాపు రూ.కోటి 55 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. సమావేశంలో జైనథ్ సీఐ సాయినాథ్ ఎస్ఐ పురుషోత్తం పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 27 : నిర్మల్‌లోని బంగల్‌పేట్ మహాలక్ష్మీ వాడలో గల కిరాణా దుకాణంలో షాట్ సర్క్యూట్ సంభవించింది. శనివారం రాత్రి దుకాణంలో మంటలు అంటుకోవడంతో ఎవరూ గుర్తించలేక పోయారు. దుకాణంలో ఉన్న రూ. 5 లక్షల సామగ్రి పూర్తిగా దగ్ధమైందని వనజ తెలిపారు. దుకాణంపై ఆధారపడి జీవిస్తున్నానని పూర్తిగా దగ్ధం కావడంతో జీవనోపాధి కోల్పోయామని అధికారులు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## విశ్వ బ్రాహ్మణ కార్యవర్గం

లక్ష్మణచాంద, ఏప్రిల్ 27: లక్ష్మణచాందలో విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా బిక్కునూరు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా ఎస్ చంద్రశేఖర్, కోశాధికారిగా ఏలేశ్వరం నరేశ్, కార్యదర్శిగా ఏలేశ్వరం గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా పగడపల్లి రాజేందర్, బిక్కునూరి నారాయణ, నాగభూషణ్, సుదర్శన్, అవినాశ్, సాయి ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ సన్మానించారు.